ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తావిభాగం

జాతీయ వార్తలు

తేదీ 27.09.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచ దేశాలకు గత పదేళ్ళలో భారత్ పై విశ్వాసం గణనీయంగా పెరిగిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోది అన్నారు.

2. మంకీపాక్స్ వ్యాధికి సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ - రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలను కోరింది.

3. ఈరోజు ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

4. కాన్పూర్‌లోని గ్రీన్ పార్క్ స్టేడియంలో భారత్-బంగ్లాదేశ్ జట్ల మధ్య రెండవది , చివరి క్రికెట్ టెస్టు మ్యాచ్ ఈరోజు జరుగుతుంది.

**PM – SONIPAT**

ప్రపంచ దేశాలకు గత పదేళ్ళలో భారత్ పై విశ్వాసం గణనీయంగా పెరిగిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోది అన్నారు. అవినీతి , బంధుప్రీతి నుంచి బయటపడ్డ భారత్ , వేగంగా అభివృద్ధి సాధిస్తోందన్న విషయాన్ని ఇప్పుడు ప్రపంచమంతా నమ్ముతోందని చెప్పారు. ఎన్నో అంతర్జాతీయ కంపెనీలు మన దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరుస్తున్నాయని మోది తెలిపారు. ఈ కంపెనీలు పెట్టుబడులు పెడితే రైతులు , యువతకు ఎంతగానో ఉపకరిస్తుందని, అందులో హర్యానాకు చెందిన వారు కూడా ఉంటారని ప్రధానమంత్రి ధీమా వ్యక్తం చేశారు. సోనీపట్ జిల్లాలోని గొహానాలో జరిగిన బహిరంగ సభలో మోది ప్రసంగిస్తూ ,

పరిశ్రమలు, వ్యవసాయ రంగాల్లో అత్యున్నత స్థానం సాధించిన రాష్ట్రాల్లో హర్యానా కూడా చోటు సంపాదించిందని కొనియాడారు. పారిశ్రామికీకరణ వల్ల పేదలు , రైతులు, దళితులకే అధిక లాభాలు కలుగుతాయని ప్రధాన మంత్రి వివరించారు. హర్యానా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనేక పారిశ్రామిక నగరాలను ఏర్పాటు చేయనున్నట్లు మోది హామీ ఇచ్చారు. హర్యానా క్రీడాకారులు ఒలింపిక్స్ , పారా ఒలింపిక్స్ లో చక్కటి ఆటతీరు ప్రదర్శించారని మోది కొనియాడారు. 2036 ఒలింపిక్స్ కు భారత్ ఆతిథ్యమిచ్చేలా కృషి చేస్తున్నామన్నారు. హర్యానాలో బీజేపీపై విశ్వాసం క్రమక్రమంగా బలపడుతోందని , కాంగ్రెస్ ఆశలు సన్నగిల్లుతున్నాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అధికారంలోకి వచ్చినా అక్కడ అవినీతి, బంధుప్రీతిని పెంచి పోషిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ DNAలోనే రిజర్వేషన్ల పట్ల ద్వేష భావం ఉందని అందుకే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జమ్మూ కాశ్మీర్ శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయన్న ప్రధాన మంత్రి , ప్రజాస్వామ్య పండుగలో పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నందుకు కాశ్మీర్ యువతకు అభినందనలు తెలిపారు.

NSD

## MPOX – ADVISORY

మంకీపాక్స్ వ్యాధికి సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ - రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కోరింది. ఈ వ్యాధి నివారణ, నియంత్రణ పద్ధతులు పాటించాలని , వ్యాధి అనుమానిత వ్యక్తులకు సరైన వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచించింది. రాష్ట్ర, జిల్లా స్థాయిలలోని ఉన్నతాధికారులు సమీక్షలు నిర్వహించాల ని, వ్యాధి అనుమానిత, ధృవీకరించబడిన వ్యక్తులకు ఆసుపత్రులలో ఐసోలేషన్ సౌకర్యాలను కల్పించా లని కూడా మంత్రిత్వ శాఖ ఆదేశించింది.

NSD

**CENTRAL GOVT - MINIMUM WAGE**

వేరియబుల్ డియర్‌నెస్ అలవెన్స్ ను సవరించడం ద్వారా కనీస వేతన రేట్లను పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కొత్త వేతనాలు వచ్చే నెల 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. కనీస వేతన రేట్ల ను నైపుణ్యం ఆధారంగా A, B, C వర్గీకరించారు. అన్ స్కిల్డ్ వర్గీకరణలో నిర్మాణం, ఊడ్చడం, శుభ్రపరచడం వంటి పనుల్లో రోజుకు 783 రూపాయలుగా నిర్ణయించారు. ఇక సెమీ-స్కిల్డ్ కార్మికులకు , కనీస వేతనం రోజుకు 868 రూపాయలు, నైపుణ్యం కలిగిన వర్గీకరణలో కనీస వేతనం రోజుకు 954 రూపాయలు , అధిక నైపుణ్యం కలిగిన కార్మికులు సవరించిన వేతనం ప్రకారం రోజుకు 1,035 రూపాయలు గా నిర్ణయించారు.

NSD

**PRALHAD JOSHI - ISBE CONFERENCE**

ప్రపంచంలోనే ఇథనాల్ ఉత్పత్తి , వినియోగంలో భారత్ మూడో స్థానంలో నిలిచిందని ఆహార , ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు. న్యూఢిల్లీలో రెండు రోజుల ఇండియా షుగర్ - బయో-ఎనర్జీ సదస్సు లో ప్రసంగిస్తూ మంత్రి ... దేశ పునరుత్పాదక ఇంధన రంగానికి మద్దతుగా నిలిచిన చక్కెర పరిశ్రమ ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. గత దశాబ్దంలో చెరకు సాగు 18 శాతం పెరిగిందని, చెరకు ఉత్పత్తి 40 శాతం పెరిగిందని అన్నారు. కనీస మద్దతు ధర కల్పించడం ద్వారా చెరకు రైతుల బకాయిలు తగ్గాయని, దేశంలోని పునరుత్పాదక ఇంధన రంగంలో రైతులు కీలక పాత్ర గా మారారని చెప్పారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి , వినియోగం, ఎగుమతి కోసం భారతదేశాన్ని ప్రపంచ కేంద్రకంగా మార్చడానికి ప్రభుత్వం గత సంవత్సరం 19 వేల 744 కోట్ల రూపాయలతో జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను ప్రారంభించిందని మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.

NSD

**WORLD TOURISM DAY**

ఈరోజు ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రజలను పరస్పరం అనుసంధానం చేయడం, ఆర్థిక వ్యవస్థలను పెంచడంలో పర్యాటక రంగానికి ప్రాధాన్యత కల్పిస్తూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకుంటారు. 'పర్యాటకం, శాంతి' ఈ సంవత్సర పు ఇతివృత్తంగా వుంది. పర్యాటక మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూఢిల్లీలో ప్రపంచ పర్యాటక దినోత్సవం 2024ను నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ఉత్తమ పర్యాటక గ్రామ అవార్డుల విజేతలను మంత్రిత్వ శాఖ ప్రకటిస్తుంది.

NSD

## NIA ARREST

అస్సాంలోని పలు ప్రాంతాల్లో పేలుడు పదార్థాలను అమర్చినందుకు సంబంధించి యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం (ఉల్ఫా-ఐ) కేసులో కీలక నిందితుడిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అరెస్టు చేసింది. నిందితుడు గౌతమ్ బారువా ను బెంగళూరు శివార్లలో పట్టుకున్నట్లు ఎన్ఐఏ ఒక ప్రకటనలో తెలిపింది. అస్సాంలోని ఉత్తర లఖింపూర్ జిల్లాలోని పలు ప్రదేశాలలో పేలుడు పదార్థాలను అమర్చిన నిందితుల్లో గౌతమ్ బారువా ఒకడని ఎన్ఐఏ పేర్కొంది. కాగా, బెంగుళూరులోని ప్రత్యేక NIA కోర్టు నిందితుడికి రిమాండ్ విధించి, అస్సాంలోని NIA ప్రత్యేక కోర్టులో హాజరు పరచాలని ఆదేశించింది.

NSD

**KALA MAHOTSAM:**

హైదరాబాద్ రాష్ట్రపతి నిలయంలో రేపు 28వ తేదీన భారతీయ కళామహోత్సవంను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిస్తారు. అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర ఈ ఎనిమిది ఈశాన్య రాష్ట్రాలపై ఈ మహోత్సవం ప్రధానంగా దృష్టి సారిస్తోంది. ఈశాన్య రాష్ట్రాల వైవిధ్య భరిత కళారూపాలను బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ప్రదర్శిస్తారనీ, రాష్ట్రపతి భవన్ ఓఎస్డి స్వాతి సాహీ హైదరాబాద్ లో మీడియాకు తెలిపారు.

MSL

**INDIA-BANGLADESH-TEST**

కాన్పూర్‌లోని గ్రీన్ పార్క్ స్టేడియంలో భారత్-బంగ్లాదేశ్ జట్ల మధ్య రెండ    వది, చివరి క్రికెట్ టెస్టు మ్యాచ్ ఈరోజు ప్రారంభం కానుంది. చెన్నైలో జరిగిన తొలి టెస్టులో బంగ్లాదేశ్    జట్టును ఓడించి, రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలని    భారత జట్టు లక్ష్యంగా పెట్టుకుంది. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టులో రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా 280 పరుగుల భారీ తేడాతో విజయం సాధించి సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. రెండో టెస్టుకు భారత జట్టులో కెప్టెన్ రోహిత్ శర్మ , యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషబ్ పంత్, ధృవ్ జురెల్, ఆర్. అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్, జస్ప్రీత్ బుమ్రా, యష్ దయాల్ ఉన్నారు.

NSD

**SHUKLA          MP-I          27.09.2024**

**CENTRAL GOVT - MINIMUM WAGE**

The central government has announced an increase in minimum wage rates by revising the Variable Dearness Allowance. The new wage rates will take effect from the 1st of next month. The minimum wage rates are categorized based on skill levels-unskilled, semi-skilled, skilled, and highly skilled, as well as by geographical areas A, B, and C. After the revision, minimum wage rates for workers in area 'A' in construction, sweeping, cleaning, and loading & unloading for unskilled work will be 783 rupees a day. For semi-skilled workers, the minimum wage will be 868 rupees a day, and for skilled, clerical, and watch & ward (without arms), the minimum wage will be 954 rupees a day. For highly skilled workers and watch & ward (with arms), the revised wage will be 1,035 rupees a day.

**WORLD TOURISM DAY**

World Tourism Day is being celebrated across the globe today. The Day is celebrated on 27th of September every year highlighting tourism's role in connecting people and boosting economies. The theme for this year

is 'Tourism and Peace.' The day also aims to foster a more sustainable and equitable tourism industry for future generations. The Ministry of Tourism will celebrate World Tourism Day 2024 in New Delhi today. It will highlight the crucial role of tourism in fostering development and global harmony. Vice President Jagdeep Dhankhar will address the event. On the occasion, the ministry will announce the winners of the best tourism village awards. Secretary-General of UN World Tourism Organisation, Zurab Pololikashvili said, tourism builds trust and respect, and it drives inclusive growth and safeguards against conflict.

**SHUKLA MP-I 27.09.2024**

**NIA ARREST**

National Investigation Agency (NIA) has arrested a key accused in the United Liberation Front of Assam (ULFA-I) case related to the planting of improvised explosive devices across multiple locations in Assam. In a statement, NIA said that the accused, Gautam Barua, was nabbed from the outskirts of Bengaluru, where he was hiding. The agency further stated that the accused was part of the ULFA (I) operatives who had placed IEDs at locations in North Lakhimpur district in Assam at the behest of the top leadership of the banned outfit. When produced before the Special NIA Court in Bengaluru, the court issued an order for transit remand and production before the NIA Special Court in Assam.

**CB/SUMIT/ANUPAM/**0512

**SHUKLA MP-I 27.09.2024**

**MPOX - ADVISORY**

Ministry of Health and Family Welfare has asked the states and union territories to undertake appropriate activities to make communities aware regarding the Monkeypox disease. In an advisory, the ministry requested the states to develop a surveillance strategy. It also provided a list of laboratories operationalized for testing. The advisory includes clinical management protocols, infection prevention and control practices, as well as a risk communication strategy. The ministry has instructed the states to assess public health preparedness at health facilities, with reviews to be conducted by senior officials at both the state and district levels. The ministry has also directed the identification of isolation facilities in hospitals for managing both suspected and confirmed cases, ensuring the availability

of required logistics and trained human resources in such facilities, and developing an augmentation plan.

**CB/PRIYA/ANUPAM/0506**

**SHUKLA MP-I 27.09.2024**

**PRALHAD JOSHI - ISBE CONFERENCE**

Food and Public Distribution Minister Pralhad Joshi has said that India has become the World's third largest Producer and Consumer of Ethanol. While inaugurating the two-day India Sugar and Bio-Energy conference in New Delhi, the Minister emphasized that the government is committed to a robust, sustainable sugar industry that is not only an economic pillar but also a driving force in India's renewable energy landscape. Speaking on Sugar Production in the country, the minister said that in the last decade sugarcane cultivation increased by about 18 percent while the sugarcane production has increased by 40 percent. He added that through Minimum Support Price, the dues of farmers has become a thing of the past and stressed on the vital role of the farmers in the country's renewable energy landscape from being the Anna Dattas to becoming Urja Dattas. Mr. Joshi added that the government has launched national green hydrogen mission last year with an outlay of 19 thousand 744 crore rupees to make India a global hub for production, usage and export of Green Hydrogen.

**CB/SUMIT/ANUPAM/**0500

**SHUKLA MP-II 27.09.2024**

**INDIA-BANGLADESH-TEST**

The second and final cricket Test between India and Bangladesh will be begin today at the Green Park Stadium in Kanpur. The hosts will be aiming to clean sweep the two-match series after defeating the visitors in first Test in Chennai. Rohit Sharma-led side defeated Bangladesh by a huge margin of 280 runs in the first test, taking a 1-0 lead in the series. According to the BCCI, the Indian squad for the second Test includes captain Rohit Sharma, Yashasvi Jaiswal, Shubman Gill, Virat Kohli, KL Rahul, Sarfaraz Khan, Rishabh Pant, Dhruv Jurel, R. Ashwin, Ravindra Jadeja, Axar Patel, Kuldeep Yadav, Mohammed Siraj, Akash Deep, Jasprit Bumrah, and Yash Dayal.

**CB/BAIG/NET/**0419